

విద్యా ప్రమాణాలు మరింత పెంచాలి
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థిపై ప్రత్యేకశ్రద్ధ వహించి విద్యా ప్రమాణాలు పెంపొందించే దిశగా కృషిచేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. - 8లో ▸



నేటినుంచి ఆపరేషన్ స్మైల్
బాలల సమస్యలు లేని ఆదర్శ జిల్లాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాను తీర్చిదిద్దాలని అదనపు ఎస్పీ వి.శ్రీనివాసులు కోరారు. - 8లో ▸

గరిష్టం/కనిష్టం
33^{0} /19^{0}

వాతావరణం
జిల్లాలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పొగమంచుతో కూడిన ఎండతో వాతావరణం వేడిగా ఉంటుంది. రాత్రి పూట చలిగా ఉంటుంది.

జిల్లా కమిటీ ఎన్నిక

భూపాలపల్లి అర్బన్: తెలంగాణ బ్రాహ్మణ సేవా వాహిని జిల్లా కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు రఘు కిరాణాచార్యులు తెలిపారు. పట్టణంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి రఘు కిరాణాచార్యులు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా దెబ్బట వరప్రసాదాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా లేక సురేష్ శర్మ, ఉపాధ్యక్షుడిగా సముద్రాల రామాచార్యులను నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర వెంకటేశ్వరశర్మ, సహాయ కార్యదర్శి వెంకటేశ్వరరావు, యువవాహిని కార్యదర్శి వారణాసిసందీప్ శర్మ పాల్గొన్నారు.



హ్యాపీ న్యూ ఇయర్


బేకరి షాపులో కేకు కొనుగోలు చేస్తున్న యువకుడు

కోటి ఆశలతో 2023కు స్వాగతం

భూపాలపల్లి అర్బన్: కొత్త సంవత్సరానికి ప్రజలు కోటి ఆశలతో స్వాగతం పలికారు. అర్ధ రాత్రి 12గంటలకు పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరాన్ని సాదరంగా ఆహ్వానించారు. 2023 సంవత్సరంలో అన్నీ శుభాలే కలగాలని అందరూ సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తూ వాట్సాప్ సందేశాలు వెల్లువెత్తాయి. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. పరస్పరం ఆలింగనం చేసుకున్నారు. సంతోషంతో నృత్యాలు చేశారు. కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ పాటలు పాడారు.

ముత్యాల ముగ్గులు..
పట్టణంలో మహిళలు రాత్రి 10 గంటల నుంచి వాకిళ్లతో ముత్యాల ముగ్గులు వేసే పనిలో నిమగ్నమయ్యారు. తెల్లవారుజామున రెండు గంటల వరకు ముగ్గులతో వాకిళ్లను నింపేశారు. మహిళలు గుంపులుగా ఒకచోట చేరి అందమైన ముత్యాల ముగ్గులు వేశారు. కొందరు కాలనీలు, సింగరేణి బ్లాక్‌లలో డీజే సౌండ్స్ ఏర్పాటు చేసుకుని డ్యాన్స్‌లతో హోరెత్తించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కిక్కిరిసిన మద్యం షాపులు
బార్లు, రెస్టారెంట్లలో రాత్రి ఒంటి గంట వరకు మద్యం అమ్మకాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో మద్యానికి కొదువ లేకుండా పోయింది. కొత్త సంవత్సరం పుణ్యమాని మద్యం ఏరులై పారింది. మద్యం షాపుల వద్ద యుద్ధ వాతావరణం నెలకొంది. మద్యం కొనుగోలు చేసేందుకు పోటెత్తారు.

డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు..
ఎస్పీ సురేందర్‌రెడ్డి ఆదేశాలలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. అంబేడ్కర్ సెంటర్, జయశంకర్ సెంటర్, గణేష్‌చౌక్, కాలనీల్లోని ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు.

మారనున్న రూపురేఖలు



2023 సంవత్సరంలో భూపాలపల్లి మున్సిపాలిటీ రూపు రేఖలు మారనున్నాయి. 15 రోజుల క్రితం నూతన టౌన్‌ప్లానింగ్‌ను తయారు చేశాం. అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన వెంటనే నూతన ప్లాన్ ప్రకారం పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతాం. మున్సిపాలిటీకి ఆదాయం రాబట్టాలనే ఆలోచనతో డిజిటల్ డోర్ నంబర్ ఏర్పాటు ప్రక్రియను అమలు చేసేందుకు సిద్ధం చేశాం. అధునాతన హంగులతో నిర్మిస్తున్న కూరగాయల, మాంసం విక్రయాల మార్కెట్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పండ్ల దుకాణాల సముదాయాలు త్వరలోనే ప్రారంభించుకుంటాం.

– అవినాష్, ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్


రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

● డీపీఓ ఆశలత


అక్రమ నిర్మాణాలను కూల్చివేయిస్తున్న డీపీఓ ఆశలత

కాటారం: చెరువు శిఖం భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి ఆశలత హెచ్చరించారు. కాటారం మండల కేంద్రంలోని ఊర చెరువు శిఖం భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను డీపీఓ కూల్చి వేయించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా నిర్మాణాలు చేపడితే సహించేది లేదన్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. డీపీఓ వెంట ఎంపీఓ ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి షగీర్‌ఖాన్, ఇరిగేషన్ ఏఈ రాజేశ్ ఉన్నారు.

3న హెచ్‌ఎంపై విచారణ

కాళేశ్వరం: కాళేశ్వరం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం, వార్డెన్‌పై ఈనెల మూడో తేదీన అధికారులు విచారణ జరపనున్నారు. మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో హెచ్‌ఎం, వార్డెన్‌గా విధులు నిర్వర్తిస్తూ గతేడాది ఏప్రిల్ 28న సస్పెన్షన్‌కు గురైన ఎం.దయాకర్‌రెడ్డిపై ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం ఈనెల 3న విచారణ చేపట్టనున్నారు. ఆయనపై ఇప్పటికే ఒకసారి ఐటీడీఏ అధికారులు విచారణ జరిపారు.

2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సంబురాలు



కేక్ కట్‌చేస్తున్న సేవా అధ్యక్షురాలు, సభ్యులు

భూపాలపల్లి అర్బన్: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. కృష్ణకాలనీలోని సేవా భవన్‌లో జరిగిన కార్యక్రమానికి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు, సేవా, అధ్యక్షురాలు మాధవిశ్రీనివాసరావు హాజరయ్యారు. సేవాసభ్యులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ కార్యదర్శి వాసవిప్రసాద్, పీఎం తుకారాం, సీనియర్ పీఓ శ్యామ్‌ప్రసాద్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, కమ్యూనికేషన్‌సెల్ కోఆర్డినేటర్ ఉత్తమ్‌కుమార్, సేవా కార్యదర్శి లక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మరింత పెంచాలి

- కలెక్టర్ భవేష్ మిశ్రా



విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్‌మిశ్రా


భూపాలపల్లి: జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థిపై ప్రత్యేకశ్రద్ధ వహించి విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించే దిశగా కృషిచేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. శనివారం ప్రగతిభవన్‌లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలపై విద్యాశాఖ అధికారులు, సీఆర్‌పీలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పలుమార్లు సూచనలు చేసినప్పటికీ విద్యార్థుల హాజరుశాతం ఎప్పటికప్పుడు అందించడంలో జరుగుతున్న జాప్యం పట్ల అసంతృప్తి వ్యక్తంచేశారు. జనవరి 2నుంచి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల హాజరుశాతం ప్రతీరోజు ఆన్‌లైన్ ద్వారా వెంటనే తెలియజేయాలని ఆదేశించారు. పాఠశాలలకు హాజరుకాని విద్యార్థులపై స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది సహకారంతో ఫాలోఅప్ చేయాలని, విద్యార్థుల హాజరుశాతం పెరిగే విధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. వినూత్న పద్ధతులను అవలంభిస్తూ పాఠ్యాంశాలు వివరించాలని తెలిపారు. పాఠశాలల్లో ఎదురవుతున్న సమస్యలను వాట్సప్ ద్వారా తెలియజేస్తే వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సీఎస్ఆర్ కింద పాఠశాలలకు మంజూరుచేసిన డిజిటల్ క్లాస్‌రూమ్‌ల వినియోగంపై కలెక్టర్ ఆరాతీశారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద కొన్ని ప్రాథమిక పాఠశాలలకు ఆంగ్ల పదాలను స్మార్ట్ టీవీలో యాప్ ద్వారా బోధించనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల పాఠశాలలు ప్రతిపాదనలు అందిస్తే వెంటనే తన నిధుల నుంచి ప్రత్యేకంగా మంజూరు చేస్తానని అన్నారు. జిల్లాలో ఉన్న 28 పాఠశాలల కాంప్లెక్స్‌లకు జనవరి 26 నాటికి ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో డీఈఓ రాజేందర్, ఎంఈఓలు, హెచ్‌ఎంలు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి..

జిల్లాలోని ప్రతీ గ్రామంలో పూర్తిస్థాయిలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసే దిశగా అధికారులు అవసరమైన తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గ్రామీణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు, అవసరమైన స్థలాల ఎంపికపై తహసీల్దార్‌లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 241 గ్రామాల్లో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 212 గ్రామాల్లో సంబంధిత స్థలాలను ఎంపికచేశామని, మరో 20చోట్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, 9చోట్ల స్థలాలు ఎంపిక చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో యువకులు, విద్యార్థులకు మానసిక, శారీరక ఎదుగుదల కోసం క్రీడా ప్రాంగణాలు ఉపయోగపడతాయని, వీటి కోసం కనీసం ఎకరం భూమి గుర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లాలోని తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేరాల అదుపులో సఫలం

- ఎస్పీ సురేందర్‌రెడ్డి
- 2022 నేర నివేదిక రిపోర్ట్ విడుదల



సురేందర్‌రెడ్డి, ఎస్పీ

భూపాలపల్లి: ప్రజల రక్షణే ధ్యేయంగా జిల్లా పోలీసులు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని, ఫలితంగా నేరాలు అదుపులోకి వస్తున్నాయని ఎస్పీ సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీసు వార్షిక నేర నివేదిక రిపోర్టును ఒక ప్రకటన విడుదల చేశారు. సంవత్సర కాలంగా జిల్లా పోలీసుల విజయాలు, సేవలు, నమోదైన కేసుల గణంకాలను ప్రకటనలో పేర్కొన్నారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రాణహిత పుష్కరాలను నిర్వహించుకున్నామని అన్నారు. గోదావరి వరదల సమయంలో పోలీసు అధికారులు, సిబ్బంది అహర్నిశలు పనిచేశారన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పలిమెల మండలంలో గోదావరి వరద పరివాహక ప్రాంతాలకు అండగా నిలిచామన్నారు. జిల్లాలో మావోయిస్టులు హింసాత్మక ఘటనలకు దిగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.

నేర నివేదిక..

మోటార్ వెహికల్ యాక్ట్-34,530 కేసుల్లో రూ.1,03,51,315 జరిమానా విధించారు. 776 డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో 74మంది నిందితులను కోర్టు ముందు హాజరుపరిచారు. 165రోడ్డు ప్రమాదాలు జరుగగా 73మంది చనిపోగా, 161మంది గాయపడ్డారు. గేమింగ్ యాక్ట్ కేసులు 39 నమోదవగా రూ.2,71,985 నగదు స్వాధీనం చేసుకుని, 294మంది నిందితులను కోర్టు ముందు హాజరుపరిచారు. 6ఎక్సైజ్ కేసులు నమోదుకాగా 55లీటర్ల గుడుంబా, 3,185 కేజీల నల్లబెల్లం, 12కేజీల పటిక, 6వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఐడీ లిక్కర్ 161 కేసుల్లో 1,779 లీటర్ల మద్యం, 71,750 విలువ, 4 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. లోక్ అదాలత్‌లో 104 కేసుల్లో రాజీపడగా, 26 మంది నేరం ఒప్పుకోగా, జరిమానా విధించారు. 269 నాన్ బెయిలెబుల్ వారెంట్‌లు జారీ చేశారు. జిల్లాలో 818 పెట్టి కేసులు నమోదు చేశారు. 9 గంజాయి కేసుల్లో రూ.1,02,000 విలువ గల 8 కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకుని 24మంది నిందితులను అరెస్ట్ చేశారు. 67 పీడీఎస్ రైస్ కేసుల్లో 1692 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్‌చేసి 101మందిని అరెస్టు చేశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 21మందిపై సస్పెక్ట్ షీట్స్, 16మందిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేశారు. జిల్లాలో మొత్తం 69 దొంగతనాలు జరుగగా 37 కేసులను చేధించారు. గత సంవత్సరంలో జిల్లావ్యాప్తంగా 1401 కొత్త సీసీ కెమెరాలు ప్రారంభం కాగా, వాటిని డిస్ట్రిక్ట్ కమాండ్ అండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేశారు. అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష, 1000 రూపాయల జరిమానా, మర్డర్ కేసులో జీవిత కారాగార శిక్ష, పట్టపగలు దోపిడీ కేసులో 10నెలలు జైలు శిక్ష, అత్యాచారం కేసులో నాలుగు నెలలు జైలు శిక్ష విధించారు.

ప్రాణంతీసిన పంచాయతీ బిల్లులు

- ఉపసర్పంచ్ బలవన్మరణం
- ఆరు నెలల క్రితం భార్య మృతి



బాల్నె తిరుపతి (ఫైల్)

కాటారం: అప్పు చేసి గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు చేసి ఏడాది గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి బిల్లులు చేతికి రాకపోవడంతో ఉపసర్పంచ్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కాటారం మండలం చిద్నెపల్లిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చిద్నెపల్లికి చెందిన బాల్నె తిరుపతి(34) ఉపసర్పంచ్‌గా కొనసాగుతున్నాడు. గ్రామపంచాయతీ పరిధిలో రైతువేదిక భవనంతోపాటు సెంట్రల్‌లైటింగ్, డోజర్ వర్క్స్, పారిశుద్ధ్య నిర్వహణతోపాటు మరికొన్ని అభివృద్ధి పనుల కోసం రూ.16 లక్షల వరకు అప్పు తెచ్చి ఖర్చు చేశాడు. ఏడాది దాటినప్పటికీ బిల్లులు చేతికి రాకపోవడంతో అప్పు ఇచ్చిన వారి నుంచి ఒత్తిళ్లు పెరిగాయి. తీవ్ర మనస్తాపానికి గురైన తిరుపతి శుక్రవారం రాత్రి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి పురుగుల మందు తాగి తిరిగి ఇంటికి వచ్చాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం భూపాలపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో శనివారం తెల్లవారుజామున వరంగల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపారు. తిరుపతి భార్య సరిత ఎనిమిది నెలల క్రితం ఆత్మహత్య చేసుకోగా, ఇద్దరు కూతుళ్లు శ్రీనిఖ, శ్రీనిత ఉన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే బిల్లులు రాకపోవడంతోనే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి బాల్నె రామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

అనాథలైన పిల్లలు..

తల్లిదండ్రులను కోల్పోవడంతో ఇద్దరు ఆడపిల్లలు అనాథలుగా మారారు. ఎనిమిది నెలల వ్యవధిలో తల్లిని, ఇప్పుడు తండ్రిని కోల్పోయారు. చిన్నారుల ఆర్తనాదాలకు అవధులు లేకుండా పోయాయి. చిన్నారుల దుస్థితిని చూసిన ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు. ప్రభుత్వం ఉపసర్పంచ్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని పలువురు కోరారు.

నేటినుంచి 'ఆపరేషన్ స్మైల్'

- అదనపు ఎస్పీ శ్రీనివాసులు



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏఎస్పీ

భూపాలపల్లి: బాలల సమస్యలు లేని ఆదర్శ జిల్లాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాను తీర్చిదిద్దాలని, ఇందుకోసం అన్ని శాఖల అధికారులు సమష్టిగా కృషి చేయాలని అదనపు ఎస్పీ వి.శ్రీనివాసులు కోరారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు, మహిళ, శిశు సంక్షేమ శాఖ తరఫున జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ, విద్యా తదితర శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. 2023 సంవత్సరం జనవరి 1నుంచి 31వ తేదీ వరకు ఆపరేషన్ స్మైల్ 9వ విడత ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో డివిజన్ స్థాయిలలో రెండు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందాలు జిల్లాలో తప్పిపోయిన, పారిపోయిన బాలబాలికలను, బాల కార్మికులను, భిక్షాటన చేసే పిల్లలను, అక్రమ రవాణాకు గురైన పిల్లలను గుర్తించి, బాలల సంక్షేమ సమితి ఎదుట హాజరు పరుస్తారన్నారు. నిరాశ్రయులైన పిల్లలకు వివిధ స్వచ్ఛంద సంస్థలు లేదా ప్రభుత్వ బాల సదనాల్లో ఆశ్రయం కల్పిస్తుందన్నారు. అనంతరం ఆపరేషన్ స్మైల్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బాలల సంక్షేమ సమితి సభ్యుడు కె.దామోదర్, సహాయ కార్మిక అధికారి వినోద, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.హరికృష్ణ, సఖి కోఆర్డినేటర్ గాయత్రి, ఎస్సై ఊర్మిళ, బాలల పరిరక్షణ అధికారులు రాజకొమురయ్య, వెంకటస్వామి, లీగల్ ఆఫీసర్ మొహినొద్దీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేటినుంచి దరఖాస్తుల స్వీకరణ



కాళేశ్వరాలయం వ్యూ(ఫైల్)

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామి ఆలయం ధర్మకర్తల మండలికి దరఖాస్తుల స్వీకరణకు రాష్ట్ర దేవదాయశాఖ ఉత్తర్వులు ఇచ్చినట్లు ఈఓ మహేష్ శనివారం ఒక ప్రకటలో పేర్కొన్నారు. శనివారం నుంచి 20 రోజుల లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో అందజేయాలని ఈఓ పేర్కొన్నారు.

మూడేళ్లుగా ఖాళీ..

కోర్టు వ్యవహారాలతో మూడేళ్లుగా కాళేశ్వరాలయం దేవస్థానం ధర్మకర్తల మండలి లేక ఖాళీగా ఉంది. ప్రస్తుతం దేవదాయశాఖ నోటిఫికేషన్ ఇవ్వడంతో ఇన్నేళ్లుగా ఎదురుచూస్తున్న నాయకుల్లో ఉత్సాహం పెరిగింది. 2020లో అప్పటి చైర్మన్ బొమ్మెర వెంకటేశం పదవి ముగియకముందే కరోనాతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ తరువాత ధర్మకర్తగా ఉన్న గంట రాంనారాయణగౌడ్ నెల రోజుల పాటు చైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన పదవి ముగియడంతో ఆ తర్వాత పాలకమండలి నియామకం జరుగలేదు. అప్పటి నుంచి ఆశావహులకు అధికార పార్టీ నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రస్తుతం నోటిఫికేషన్ వెలువడటంతో ఆసక్తి గల అభ్యర్థులు ఇప్పటికే మంథని, భూపాలపల్లి, హైదరాబాద్‌లో అధికారపార్టీ నేతల వద్దకు పరుగులు తీస్తున్నట్లు తెలిసింది.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

బిల్డింగ్ అమ్మబడును

వరంగల్ ఖిలామాబాద్ ఉర్సు దర్గా దగ్గరలో మెయిన్ రోడ్డు తూర్పు ఫేసింగ్ గల 200 గజాల బిల్డింగ్ అమ్మబడును. వివరాలకు వెంటనే సంప్ర॥ 6300185339, 9347219693. [W-775936]

PLOT FOR SALE

హసన్‌పర్తి కాలనీ RTC కాలనీ St.Marys హైస్కూల్ దగ్గర 231 చ॥గ॥ల W/F 30 ft రోడ్లు రెండువైపుల గల ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్ సంప్ర॥ 9391993271. [W-775755]

మామునూర్‌లో అభివృద్ధి చేసిన కుడా లే అవుట్ 263, 228, 200, 165, 134 గజాల ప్లాట్లకై. సెల్: 9032111600. [W-775754]

షాద్‌నగర్ (రంగారెడ్డి జిల్లా) సమీపంలో BBG (బిల్డింగ్ బ్లాక్స్) లోని ప్లాట్లు కొనబడును, అమ్మబడును. సెల్. 8309715131, 9010707747. [J-1303]

SERVICES

డాక్యుమెంట్స్ పోయినవి

నేను, మహ్మద్ గూలాం, S/o: గూలాం దస్తగిరి, వ: 68 సం॥, వృత్తి: రిటైర్డ్ ఎంప్లాయ్, ఇ.నెం.10-5-175, గిర్మాజీపేట, వరంగల్ జిల్లా. నా అవసర నిమిత్తం ఆటోలో గిర్మాజీపేట నుండి రత్న హోటల్ వరకు ప్రయాణిస్తున్న క్రమంలో ఒరిజినల్ ల్యాండ్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 479/1984, గ్రా॥ గొర్రెకుంటలో గల స్థలానికి సంబంధించినవి మం॥ గీసుగొండ, వరంగల్ జిల్లా చెందినవి. ఇట్టి డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో నా సెల్ నెం.9849571983 కి సంప్రదించి తగిన పారితోషికం అందించబడును. [W-1144033]

VISION WATER PURIFIER

New year Offers 50% Discount All Purifier Sales & Service, Cell: 8499004848, 9652104848. [WA-6452]

FINANCE

హౌసింగ్, బిజినెస్, పర్సనల్, మార్టిగేజ్ & ఉద్యోగస్తులందరికి పర్సనల్ ఋణాలు ఏ బ్యాంకులలో అయినా ఇప్పించబడును & IT Returns, GST License చేయబడును. పద్మావతి ఫైనాన్స్-WGL. 9618767116 [W-775931]

OLD AGE HOME

స్టార్ ఓల్డ్ ఏజ్‌హోమ్/ హోంకేర్ సర్వీస్ 24 గం॥ వృద్ధులను, పెద్దవారిని, పేషెంట్‌లను, చిన్న పిల్లలను చూసుకోవడానికి ఇంటి పని, వంట పని, చేయుటకు, మీ ఇంటి వద్దకే అనుభవం గల వర్కర్లని, స్త్రీ, పురుషులను పంపించగలము. సెల్ నెం: 8897730132, 8186926067. [W-775756]

BUSINESS OFFER

మీ ఖాళీ సమయాన్ని సైతం డబ్బుగా మార్చుకోవాలనుందా? మీరు ఫ్రీగా ఉండే సమయంలో నెలకు 10,000 నుండి 30,000 వేలు సంపాదించండి. మీ తప్పని రకాల స్కిల్స్ ఇప్పి. మీ జీవితంలో ఉన్నత స్థాయికి చేర్చే అవకాశం మా దగ్గర ఉంది. Entry Fee 100 రూ/- Ph: 9701715710 అనిత [W-775937]

ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో తక్కువ ఇన్వెస్ట్ చేసి డైలీ ఆదాయం పొందండి. సంప్ర: 6300982038 [H-787416]

CHANGE OF NAME

I, Kumbham Satyanarayana, S/o. Kumbham Ramreddy, R/o. 1-8-151/2, Balasamudram, Hanamakonda, Warangal Urban, Telangana - 506001, have Changed my Name and shall hereafter be known as Kumbham Satyanarayana Reddy for all Proposes. [HA-7845]

WANTED

కిరాణం & జనరల్ స్టోర్స్‌లో పని చేయుటకు 1సం॥ అనుభవం గల స్త్రీ/పు॥ కావలెను. ఆకర్షణీయమైన జీతం. వరంగల్ లోకల్ వారికి మాత్రమే. యువరాజ్ కిరాణం, అండర్‌బ్రిడ్జ్ దగ్గర, WGL, 9490133696. [W-775892]

Wanted ITI Civil / Diplomo Civil Holder To Work at Bank Valuers Office Warangal Send Resume, Whatsapp No : 95057 99599 [V- 776958]

ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776225]

అతి తక్కువ పెట్టుబడితో కంపెని నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి క్రొత్త రికార్డ్స్ వ్రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ : 8465843194 [G-338]

ప్రముఖ డిటర్జెంట్ కంపెనీకి ఏరియా వారిగా డిస్ట్రిబ్యూటర్స్ మరియు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 7729991156, 9848005286 [Y-1052631]

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్‌ను చూసుకోవడానికి వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీతం: 18K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్ : 9848571888. [H-786810]

అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి పేషెంట్‌కేర్/ ఇంటి/వంటపని చేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 26,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. Ph: 9966568882, 9963489661 [HA-789]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.